# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 16 అక్టోబర్ 2024

తెలంగాణ ప్రాంతీయం




# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

## అందజేసిన బిజెపి యువనేత మల్గారి వైభవ్ రెడ్డి

**చేవెళ్ళ అక్టోబర్ 15 ( నినాదం న్యూస్):-** చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గ్రామానికి చెందిన జగ్గల కుమార్ ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడిపోయి నగరంలోని ప్రీమియర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఇప్పటికి మూడు లక్షలు ఆసుపత్రికి ఖర్చయ్యాయి. విషయం తెలిసిన చేవెళ్ల మండల భారతీయ జనతా పార్టీ యువ నాయకులు మల్గారి డాక్టర్ వైభవ్ రెడ్డి వైద్య నిమిత్తం తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. అందుకు కుటుంబికులు, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైభవరెడ్డి మాట్లాడుతూ... ప్రాణాపాయ స్థితిలో ఉన్న జగ్గల్ల కుమార్ కు తమకు ఆర్థిక సహాయం అందించాలని సామాజిక మాధ్యమం 'సోషల్ మీడియా' ద్వారా ప్రజలను కోరారు.

## ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల

**చేవెళ్ల అక్టోబర్ 15( నినాదం న్యూస్):-** చేవెళ్ల పట్టణంలో గల శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నకు ధర్మకర్తల మండలి నియమకమునకు కమిషనర్ దేవాదాయ శాఖ హైదారాబాద్ నోటిఫికేషన్ విడుదల చేసారు.

ఆసక్తి గల వారు 20 రోజులలో శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని టీ నరేందర్ తెలిపారు.

# స్మశాన వాటికకు మోక్షం ఎప్పుడు ?

**కలగానే మిగిలిన రామన్నపల్లి స్మశాన వాటిక**

**దహన సంస్కారాలకు వెళుతున్న శవాన్ని అడ్డగించిన రైతులు**

**అధికారులు సర్ది చెప్పడంతో సద్దుమణిగిన వివాదం**



**జమ్మికుంట, అక్టోబర్ 15 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మారిన ప్రజా ప్రతినిధులు మారిన రామన్నపల్లి గ్రామస్తుల చిరకాల వాంఛగా ఉన్న స్మశాన వాటిక ఏర్పాటు మాత్రం కలగానే మిగిలిపోతుంది. మంగళవారం గ్రామానికి చెందిన సంపంగి సమ్మయ్య అనే వ్యక్తి మృతి చెందడంతో మృతదేహానికి అంత్యక్రియలు చేసేందుకు ఊరు చివరికి తీసుకు వెళుతుండగా ఆ మార్గంలో పట్టా భూమికి సంబంధించిన యజమానులు ఉండి తమ స్థలము గుండా మృతదేహాన్ని తీసుకురాకూడదని చెప్పడంతో పట్టా దారులు కౌన్సిలర్ రవీందర్ తో వాగ్వివాదానికి దిగారు. గ్రామంలో ఉన్న నాలుగు చెరువులు కబ్జాకు గురయ్యాయని గతంలో పలుమార్లు తాసిల్దార్లకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కౌన్సిలర్ రవీందర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ నుండి వచ్చిన అధికారులు సైతం స్మశాన వాటిక కోసం రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించకపోవడంతో వచ్చిన నిధులు సైతం వెనుకకు మరలిపోయాయి. చనిపోయిన మృతదేహాన్ని తమ భూమి గుండా తీసుకు వెళ్ళకూడదని పట్టాదారులు అభ్యంతరం తెలపడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న సీఐ రవి తమ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించి సమస్య సద్దు మనిగేలా చూడాలని కోరారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తాసిల్దార్ రమేష్ హామీ ఇవ్వడంతో అంత్యక్రియలు సజావుగా జరిగాయి. కాగా గ్రామంలో ఉన్న చెరువులను కుంటలను పలువురు నాయకులు కబ్జాలు చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, స్మశాన వాటిక విషయానికొస్తే దానిని దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కౌన్సిలర్ రవీందర్ ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కోరల్లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడంతోపాటు గ్రామ ప్రజల కోరిక అయిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**- పశు వైద్య అధికారి డాక్టర్ శిరీష**

**చేవెళ్ల అక్టోబర్ 15( నినాదం న్యూస్):-** పశువులకు గాలికుంటు సోకాకుండా వ్యాధి నివారణ టీకాలను మంగళవారం నుంచి వేస్తున్నట్లు చేవెళ్ల మండల పశు వైద్య అధికారి డాక్టర్ శిరీష తెలిపారు. చేవెళ్ల మండలం లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం 15-10-2024 నుండి 14-11-2024 వరకు పశువులకు ఇవ్వడం జరుగుతుంది కావున రైతులందరూ ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చేవెళ్ల మండల పశువైద్య అధికారిని డాక్టర్ వి. శిరీష, తెలియచేశారు. అలాగే ఈరోజు పల్గుట్ట గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వద్దంటే చుడీదార్ వేసుకుందని

# భార్యను చంపిన భర్త

**చేవెళ్ల అక్టోబర్ 15( నినాదం న్యూస్):-** వద్దంటే చుడీదార్ వేసుకుందని భార్యను చంపేసిన ఘటన చోటుచేసుకంది. వీరిద్దరు కొత్తపేట సరస్వతీనగర్‌లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కొడుకులు హైదరాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. అనుమానం పెనుభూతమై.. చిన్న విషయానికి భార్యను చంపేసిన ఘోరం హైదరాబాద్ లో చోటు చేసుకుంది. తాను వద్దన్నా.. చుడీదార్ వేసుకుందున్న ఒక్కకారణానికి మృగంగా మారిన భర్త.. భార్యను విచక్షణరహితంగా పొడిచి చంపేసిన వైనం షాకింగ్ గా మారింది. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ హత్య ఉదంతంలోకి వెళితే.. కొణిజేడు గ్రామానిక చెందిన వెంకటేశ్ – సోనీలు దంపతులు. వీరిద్దరు కొత్తపేట సరస్వతీనగర్‌లో ఉంటున్నారు. వీరికి ఇద్దరు కొడుకులు. వారికి పద్నాలుగేళ్లు.. పన్నెండేళ్లు. వెంకటేశ్ భవన నిర్మాణ మేస్త్రీగా పని



చేస్తుంటే.. సోనీ ఇళ్లల్లో పని చేస్తూ ఉంటుంది. కొద్దిరోజులుగా సోనీపైఅనుమానాన్ని పెంచుకున్నాడు భర్త వెంకటేశ్. ఇటీవల సోనీ తన వస్త్రధారణ మార్చుకొని చుడీదార్ వేసుకుంటోంది. అయితే.. ఆ డ్రెస్ వేసుకోవద్దని గొడవ పడేవాడు. ఆదివారం ఒకరి ఇంటికి పని కోసం వెళ్లిన భార్యను ఇంటికి తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా డ్రెస్ మీద గొడవ జరిగింది. దీంతో ఆమె చుడీదార్ నున చించేశాడు. ఆపై కూరగాయలు కోసే కత్తితో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు.తీవ్ర రక్తస్రావానికి గురైన ఆమె స్పృహ తప్పింది. సమాచారం అందుకున్న108 సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని ఆమె చనిపోయినట్లు గుర్తించి.. పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో భార్య తనపై దాడి చేస్తే.. తప్పించుకోవటానికి తాను చేసిన పోరులో గాయాలు అయినట్లుగా చెబుతూ.. తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అయితే.. చివరకు తానే చంపినట్లుగా ఒప్పుకున్నాడు. దీంతో అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్ కు పంపే ప్రయత్నాలు చేస్తున్నారు.